

యస్. బి. ప్రొడక్షన్సు వారి

# మాయా రంభ

డైరెక్టర్... టి. పి. సుందరం

చమ్రియా రిలీజ్

All Right Reserved.

# మాయారంభ

## తారాగణం

| | | |
|---|---|---|
| శ్రీమతి అంజలీదేవి | ... | కళావతి |
| ,, జి. వరలక్ష్మి | ... | రంభ |
| ,, శ్రీరంజని | ... | అడవి పిల్ల |
| ,, సౌదామిని | ... | కళావతి చెలికత్తె |
| ,, సురభి కమల | ... | కపాలిని |
| ,, జయలక్ష్మి | ... | వసంత, రంభ చెలికత్తె |
| ,, రేవతి | ... | యక్షిణి |
| శ్రీ కె. రఘురామయ్య | ... | విద్యాధర |
| ,, యన్. టి. రామారావు | ... | నలకూబర |
| ,, సి. యస్. ఆర్. | ... | నారద |
| ,, బలిజేపల్లి లక్ష్మీకాంతకవి | ... | కపాలిక |
| ,, కె. శివరావు | ... | ఉద్దండ |
| ,, కుంపట్ల | ... | తోటమాలి |
| ,, కె. వి. శ్రీనివాస్ | ... | క్రిష్ణ |
| ,, ఏ. యల్. నారాయణ | ... | పరకాయయోగి |

—: ఇంకా తదితరులు :—

## టెక్నీషియన్లు

కెమేరా : పి. శ్రీధర్
సౌండ్ : వి. యస్. రాఘవన్, దిన్‌షా
ఆర్టు డైరెక్టర్ : సి. రామరాజు
మ్యూజిక్ : ఓగిరాల రామచంద్రరావు
మేకప్ : హరిబాబు, యస్. మరిగయ్య, అసిస్టెంట్, పాండ్యన్
కథ, డైలాగ్సు : బలిజేపల్లి లక్ష్మీకాంతకవి
డ్యాన్సు : వేదాంతం రాఘవయ్య, వెంపటి సత్యం.
స్టిల్ కెమేరా : ఆర్. యస్. నాగరాజరావు
ఎడిటింగ్ : జి. డి. జోషి, అసిస్టెంట్లు, ఆర్. కె. మూర్తి
ప్రొడక్షన్ మేనేజరు : జి. డి. దేశపాండే
స్టూడియో : న్యూటోన్ అండ్ వాహిని, మద్రాసు
డైరెక్షన్ : టి.పి. సుందరం, అసిస్టెంటు, వరహాల రాజు

# MAYA RAMBHA

1950

## SYNOPSIS

Narada smells food for himself in Rambha's endeavours to pollute the fervent penance of a Rishi and pricks her varity, which ultimately results in the latter's expression of her unique beauty and his challenge thereof. The opportunity presents itself are long for Narada to insult Rambha in Lord Krishna's Birth day Durbar, when he crowns Kalavathy, the Lord's Court Dancer and his own disciple with the honour of a dance recital in partnership with Vidyadhra, another student of his, innoring the claims of Rambha and Nalacoobara. The Lord presents a Manikyamala jointly to Kalavathy and Vidyadhra, the clims over which the latter rejects, when offered by the former.

Now Vidyadhara and Nalacoobara remain at Dwaraka the former with his Curu and the letter forced by his love for Kalavathi. Rambha is hurt on both sides and she too stays there to mend her husband. Kalavathy methodically reveals to Vidyadhara her heart which has been reserved for him since their very first meeting, and Vidya learning love, often and on they meet in the garden of Narada's Ashram. On one such occasion Nala watches their intimacy in the form of a deer and becomes restless. The more Rambha tries to control him the more obstinate does he turn. He visits Kala's house and offers her his all for her love, but in vain. Then he meets Kala in the garden in the form of Vidyadhara for whom she is waiting and appearing as Nala to Vidyadhara who, having been engaged in taking Bagavath Geetha from Lord Krishna, comes there late makes him misunderstand that he (Nala) is the one who is really loved by Kala. With this stroke Vidya takes leave of his Guru, to be away from Dwaraka and away from all that is feminine in the world. The innocent Kala goes out alone in search of him, not knowing her crime that is absent and Uddanda, her maid's husband, starts in search of her.

Nala, in his pursuit of Kalavathy, finds her in the forest and tries to molest her, diverting the path of Uddanda who approaches the spot, by creating a Yakshini when Rambha appears on the scene and Kala slips off. Narada comes there and informs Rambha of Indra's curse on her, whereby she is deprived of her divine powers, for neglecting her duty. Rambha mistakes Kala as reciprocating Nala's love and decides to do away with her life.

Uddanda for his misbehaviour with a Parkaya Yogi is cursed by him to a dove.

Kalavathy while searching for Vidyadhara, is caught in a storm and finally loses eyesight. Vidya, who by now has almost completed his visits to temples, meets Kala on is way to Bhuvaneswaram, but the chance of the revelation of Kala's innocense is spoiled by yet another treacherous act of Nalacoobara who gains Kala's sympathy in the form of a baby and creates a motherly atmosphere about her, seeing which Vidyadhara confirms her infidelity and goes away without speaking to the blind one. Taking his original form out of the baby. Nala again tries to molest Kalavathy when an earthly Kalpaka defends her lowering Nala's colours.

But the troubles and tribulations of Kala who, though blind, throws off Kalpakavalli's shelter and proceeds in search of Vidya only to know her crime and die, never appear to end. Rambha from behind the idol of Bhuvaneswari Témple instigates Kapalika, a staunch devotee of the Goddess and an aspirant of Samrajyasiddhi to sacrifice Kalavathy at the altar of the Goddess to gain his ends when he is out to sacrifice himself for the purpose. So Kalavathy now falls from the frying pan into the fire of the merciless Kapalika's hands, who takes her to the alter under pretext of showing her husband, and not withstanding the appeal of the old Kapalini there, raises his sword which, while measuring its distance from Kala,s neck clashes with another.

*Rest on the screen.*



# మాయారంభ

— కథాసంగ్రహము —

కలహాభోజనుడైన నారదుడొకనాడు రంభ ఒక మహర్షి తపోభంగ ప్రయత్నము చేయుచుండుట చూచెను. తానే అందమైనదానినని గర్వించుచున్న రంభ మనోగర్వ మెటులైనను అణచదలంచి తగిన సమయమునకై వేచియుండెను. శ్రీకృష్ణ జన్మదినోత్సవము నాడు నారదుడు తన శిష్యులైన కళావతి విద్యాధరులతో నాట్యప్రదర్శన మేర్పాటు చేయించి రంభా నలకూబరుల అధిక్యతను త్రోసిరాజనెను. శ్రీకృష్ణుడు కళావతీ విద్యాధరుల నాట్యమును మెచ్చి వారిరువురకు మాణిక్యమాలను బహుమతిగా యిచ్చెను. కళావతి దానిని విద్యాధరుని కీయబోగా అతడు నిరాకరించెను.

విద్యాధరుడు అనుగురువుగారితోపాటు ద్వారకలోనే యుండెను. కళావతీ వ్యామోహితుడైన నలకూబరుడు కూడా ద్వారకను వదలి వెళ్ళలేదు. రంభకిరువురు యిరువైపుల అవమానమే ఎదురయ్యెను. తన భర్తయైన నలకూబరుని మనస్సు మార్చుటకు గాను ఆమెకూడ ద్వారకలోనే ఉండిపోయెను. కళావతి తన ప్రేమను విద్యాధరునకు క్రమముగ తెలియజేసెను. వారిరువురును తరచుగ నారదాశ్రమమున తోటయందు కలుసుకొనుచుండిరి. లేడి రూపములోనుండి వీరి ప్రేమకలాపము చూచిన నలకూబరుడు వీరి అన్యోన్య ప్రేమను సహించలేకపోయెను. రంభ అతని దృష్టిని మరల్పజూసెను కాని లాభము లేకపోయెను. ఒకనాడు విద్యాధరుని కొరకై తోటలో నిరీక్షించుచున్న కళావతియొద్దకు విద్యాధరుని వేషముతో నలకూబరుడు వెళ్ళెను. అప్పుడే శ్రీకృష్ణుని వద్దనుంచి భగవద్గీతను తీసుకొని వచ్చుచున్న విద్యాధరునికి నలకూబరుడు తన నిజ స్వరూపములో కనబడెను. విద్యాధరుడు విశ్వేష్టుడై కళావతి రహస్యముగా నలకూబరునే ప్రేమించుచున్నదని తలచి తన గురువువద్ద శెలవు గైకొని వెంటనే ద్వారక విడిచి వెళ్లిపోయెను. అసలు ఆనాటినుండి స్త్రీ సంబంధమునే ప్రపంచములోనుంచి వదలుకొనెను. ఏపాపమెరుగని కళావతి విద్యాధరుని కొరకై వెదుకుచుండెను. ఆమె కనుపించకపోవుసరికి తన నెచ్చెలి భర్తయైన ఉద్దండుడు ఆమె కొరకై వెదక నారంభించెను.



కళావతిని వెంటాడి వచ్చుచున్న నలకూబరుడామెను ఒక అడవిలో బలవంతము చేయబోయెనుగాని ఆ సమయమునకే రంభ అక్కడికి వచ్చుటచేత అతని ప్రయత్నము నిష్ఫలమయ్యెను. కళావతి మాత్రము ఆపదనుండి తప్పించుకొనెను. ఆ సమయానికే కలహప్రియుడు నారదుడు ఏతెంచి రంభ తన దేవతాశక్తినంతయు కోల్పోవునట్లు ఇంద్రుడు శపించెనని ఆమెతో చెప్పెను. కళావతి కూడా నలకూబరునే ప్రేమించుచున్నదని అనుమానపడి ఆమె నెట్లయినను హతమార్చవలెనని రంభ నిశ్చయించుకొనెను.



ఒక పరకాయ మునిపుంగవుని అవమానించుటచేత ఉద్దండుడు ఒక పావురమగునట్లు శపింపబడెను.

విద్యాధరుని వెదకుచూ నానాకష్టము లనుభవించుచున్న కళావతి ఒక భీకరతుపానులో చిక్కుకొనెను. చివరకామె తన దృష్టిని కూడా కోల్పోయెను. తీర్థయాత్రలను సేవించి వచ్చుచున్న విద్యాధరుడు కళావతిని భువనేశ్వరము వెళ్ళుత్రోవలో కలిసికొనెను. కాని మోహాంధుడైన నలకూబరుడు తిరిగి అడ్డుతగిలెను. పసిపాపరూపము ధరించి నలకూబరుడు కళావతియొద్దనుండెను. ఈ దృశ్యమును చూచి విద్యాధరుడు కళావతియందు తనకున్న అనుమానమును స్థిరపరచుకొని పాపమామెను పలుకరించకుండగనే వెడలిపోయెను. పసిపాప రూపునుంచి యథార్థస్థితికి వచ్చి నలకూబరుడామెను చెరుప నుంకించెను; కాని కల్పవృక్ష మామెరక్షణకు వచ్చి నలకూబరుని యత్నమును విఫలపర్చెను.

విద్యాధరుని ఎటులైనను కలుసుకొని తనతప్పు యేమో తెలుసుకొని మరణించవలెనన్న కళావతి అనుభవించెడి కష్టములకు అంతులేదు. కల్పకవల్లి యొసంగిన ఆతిథ్యమును కూడా విడిచి ఆమె విద్యాధరునికొరకై వెదకుచుండెను. భువనేశ్వరి ఆలయములో కపాలికుడొకడు సామ్రాజ్యసిద్ధికై దేవి నారాధించుచుండెను. దేవి యెదుట కపాలికుడు తన ఆశయసిద్ధికై ఆత్మహత్య చేసుకొనబోవుచుండగా రంభ విగ్రహము వెనుక నిలబడి ఆ త్రోవనే పోవుచున్న కళావతిని దేవికి నైవేద్యమిడి తన ఆశయసిద్ధి పొందుమని చెప్పెను. తన భర్తను చూపెదనని కళావతిని మోసగించి కపాలికుడామెను దేవివిగ్రహము వద్దకు తీసుకుపోయెను. వృద్ధకపాలిని ఎంతచెప్పినను వినక కళావతిని చంపుటకై కత్తియెత్తగా మరియొక ఖడ్గము తన కత్తికి ఎదురు తగిలెను. చివరకు కళావతి గతి యేమైనది? ఆమె విద్యాధరుని కలుసుకొనినదా? నలకూబరునికి ఎట్టిబుద్ధివచ్చినది? పావురమేమైనది? మొదలైన విషయములను తెరపై చూచి ఆనందించండి.





## పాటలు

### మేనక - ఊర్వశి

చిన్నారి, పొన్నారి, జడదారీ! మేలుకో
మిన్నేటి తరంగాలలో! వినువీధి తారలలో!
కనువిచ్చి చూడరాద? కల్యాణవాంఛలేద?
సన్యాసమెందుకయ్యా? సంసారి కావయా
నిన్నే వలచిరా నిరోధింతువేల?
ననువరించి, మదిరమించి,
మరులీలదేలవోయి బైరాగీ! విరాగి!

### రంభ

రాగముతో ననుకనుమా
సురభోగము గైకొని మనుమా ॥రాగము॥
కలువల కనుగవ తెఱచి
నీ తలపున జపవిధి మఱచి ॥అనురాగముతో॥
ఈ కొంగజప మేలనయ్యా?
మా కొంగుగాలి కైవల్యమయా
ఈ రంభజోలి వైకుంఠమయా
ఈ జటాజినములనువిడి - కురులవిరులిడి
కుసుమశరకేళి విరిపొదలలో విరాళిరమించి
సుఖపడుమా - నీ జపతపములకు
అనుభవఫల మిదెలెమ్మా - ॥రాగము॥

### డ్యాన్సు పాట

గొల్లవాడు:- ఏయ్! జిలిబిలిచీరకట్టి - కలకలలాడుతూ
కులుకుచుపోయే పనియేమే?
ఓ చక్కనిచుక్క! వడిగాపో పనియేమే?



గొల్లపిల్ల:- కులపతి కృష్ణుడు పుట్టిన పండుగ యీనాడె
యదుపతి పండుగ యీనాడె
ఆ వన్నెలు చిన్నెలు వేడుకలన్నీ కన్నులచూడాలి
యీ కానుక లియ్యాలి



వడివడిగానే పోవాలి - ఓ వయ్యారి మామా!
సమయానికి చేరాలి



గొల్లవాడు:- మాయాగోపాలుని కడకేనా? యీ సంబరమంతా
బాలా! గోపాలుని కొరకేనా?
పిల్లనగ్రోవి చల్లగనూది గొల్లపడుచుల
మనసు కొల్లగొన్నాడే!

గొల్లపిల్ల:- ఆ వేణుగానమే ముజ్జగములకు భక్తిమార్గము
తరించేముక్తిమార్గము-ఆ పరమాత్మే భగవంతుడుగా
మామా! క్రిష్ణపరమాత్మే భగవంతుడుగా

గొల్లవాడు:- భగవంతుడనగానె సరిపోయెనా?
శిశుపాలు నిల్లాలుగా నెంచిన రుక్మిణీదేవి కల్యాణసమయాన
నడిదారిపొంచి - సతిదొంగిలించి - పెళ్ళాడినాడె! అదిన్యాయమ?
తాను భగవంతుడైతే అదిన్యాయమ?

గొల్లపిల్ల:- మనసార వనమాలినే తన పతిగా వరించేమాలక్ష్మి ఆరుక్మిణి
పెరవానిబారి పడనీక - కాచుటది నేరమా?

గొల్లవాడు:- మనరాధ మనసార ప్రేమించలేదా?
దానిగతి అడవిపాలు కాలేదా?

గొల్లపిల్ల:- అది ప్రేమకాదోయ్ ఓ మామా! రాధికాభక్తిసీమ!

రాధ:- నందబాల! బృందావనలోల! ఎందున్నావోయీ?
క్రిష్ణా! నే నెంతని వెదకుదునోయీ!

కృష్ణుడు:- కొందలమేల? సుందరినే నీడెందమునన్నలేనా?
ఓ రాధ! చారుశీల! నీమానస వీణారాగమునకు నేశృతి గానా?

### రంభ

వీరారసికులు? కళారసికులు?
వీరారసికులు? నవరససుధాకళారసికులు?
నా నాట్యగానముల నాణెము తెలియ ॥వీరా॥



అలదోలుకొను అడవిమానిసులు
పాలుపెరుగమ్మి బ్రతికేవారలు ॥వీరా॥
తగవులమారి జడదారి
తానొక మొనగాడా నాట్యమున?



గొల్లకేని కొలువులోని లాసిక
ముల్లోకముల చలాసుణియా ? ||వీరా||
ఘల్లని గజ్జియ మ్రోగినంత నే
ఝల్లన వలదా యోగిమానసము ?
గజ్జ కట్టినంత నే కళావతి
జౌనా దేవజాతిరంభ ? ||వీరా||

కళావతి

ఇరువుర మొకటై సేవించితిమి
పరమాత్ముని మనసార ||ఇరు||
ఈ నవమాణిక్యమాల
భగవానుని సంకల్పలీల
చెరిసగముని వేరుసేయుకయె
యిరువురి సగములు ఏకసూత్రమున
కూర్చించి సత్కరించె శౌరి
లీలానాటక సూత్రధారి
మాకీ నవమాణిక్యమాల
నీ జోడిక నేనేనోయి ప్రియా !
నా జోడిక నీవేనోయి
తోడు నీడ నీవేనోయి
గూడుకట్టుకొన్నానోయీ
గాడె నామదిలో — ప్రియా ! ||నీజోడిక||

విద్యాధర



ఆహా ! మధురతరం !
మనోహరం ||ఆహా||
నవభావకళ లేవియో
చిగురించె నీ నటనమున ||ఆహా||
నీపద విన్యాసలీలల రవళి
లలితరాగ సల్లాపన సరళి





పలుకరించి మురిపించి కవ్వించి
మధురభావముల తేలించి
కులుకు, తళుకు తలపుల
వలపుల పులకల కిలకిలి పే ||ఆహా||

ఉద్దండ - చంపక

ఉద్దండ :- రాత్రి — పగలు
రాత్రి పగలనక నీవు రంగు రంగు చేసుకొని
రాకపోకలేల నే రమణి ముద్దులరాణి ?
ఈ రంగు రంగు లేల నే రమణి ముద్దులరాణి !

చంప :- ఓ —— రాజ !

ఉద్దండ :- ఆ —— రాణి ?

చంప :- కారుమబ్బు కమ్ముకొచ్చె - ఏరుమీద ఏరువచ్చె
ఏరుదాట నావలేక యింతరాతిరాయెరాజ
ఇంతకోపమేలరా రమణి ముద్దులరాజ

ఉద్దండ :- తొల్లింటివలెగాదు తుమ్మెదా - యింక
ఒల్లవుగానన్ను తుమ్మెదా
దోరముగ్గినపళ్ళు తుమ్మెదా — కోరి
దూరేవు సందుల్లో తుమ్మెదా
దూరపుకొండలు నునుపని - కోరి
దూరేవు సందుల్లో తుమ్మెదా
చెప్పివెళ్ళరాదా ? పోనీ వెళ్ళిచెప్పరాదా ?
యీ రాకపోకలేలనే రమణి ముద్దులరాణి ?
నా చిన్నిముద్దులరాణి - నా బుల్లిముద్దులరాణి !

చంప :- మొగుడా ! నే మునుపటివలె నే లేనా ?
ఓ మొగుడా ! నా మొగుడా ! నీ ముద్దులభార్యను
కళ్ళుచూడు కళ్ళందముచూడు కానా ?
కళ్ళనువున్న కాటుకచూడు
కాళ్ళుచూడు కాళ్ళందముచూడు
కాళ్ళనువున్న గజ్జెలుచూడు
మొగుడా ! నే మునుపటివలె నే లేనా ?
నా మొగుడా ! నీ ముద్దులభార్యను కానా ?





ఉద్దండ :- కళ్ళుచూస్తి కనుసైగలు చూస్తి
కాళ్ళుచూస్తి నీగంతులుచూస్తి
గెంతులు నేర్పిన కంతునిచూస్తి
గెంతులలో నాకంతయు తెలిసె
జల జల జల జల ఝుం ఝుం ఝుం
జల జల ఝుం - జల జల ఝుం జల
ధిక్కారమును సైతునా? కుటిలమతి
ధిక్కారమును సైతునా ?

రక్కసీ! కర్కసీ! ముక్కలుగ చేతునే
ముక్కు చెక్కెదన్ - గుడ్లుపీకెదన్
పీకనరికెదన్ - డొక్క చీల్చెదన్
ధనాధన్ - ధనాధన్ - ధన్ ధన్ ధన్

## కళావతి - విద్యాధర

కళ :- నీకేవశమైతినోయి - నాడే తొలిచూపులోనె
మొగ్గ లేతవలపు నీకే ముడుపుగట్టినానోయి
నే ముడుపుగట్టినానోయి

విద్య :- చెలి! నీవు నాచెంత నడయాడినంతనే
నవజీవకళలు నాలో పులకించునే !
చెలియా! పులకించునే !

కళ :- హాయి హాయి నీమాట - ఔరా! వరాలమూట !
నవ్వులాటకా ?

విద్య :- నన్ను నమ్మజాలవా? ఓమనోహారిణి !
ఒరులు నీదునీడనైన దరిజేరినంతనె
ఓర్వలేని తనమదియేమో! కళాసుందరీ !

కళ :- ఔనా? నీయంతరంగమున దాచికొమ్ము నేనీసొమ్ము

విద్య :- ఎన్ని జన్మాలకేని మనకెడబాటే మరిలేదుసుమీ!



కళ :- బాసజేసికొందామా ?

విద్య :- ముమ్మాటికి యిదె శివునాన !

కళ } బాసజేసికొందామా? ముమ్మాటికి యిదె శివునాన !
విద్య } జన్మ జన్మాలకేని మనకెడబాటే మరిలేదుసుమీ!
లేదుసుమీ! లేదుసుమీ ?



## కళావతి - మాయవిద్యాధర



కళ :- ప్రియసఖ రావోయీ బిరాన
మరచిపోయినావా నీయాన? ॥ప్రియ॥

మాయవిద్య :- మెల్లగా చల్లగా మాటాడు
రాగల ప్రియుడింక రాడా? వగపేల ?
ఓబాలా! వగపేల ?

కళ } వలపులు ఫలియించె - యీనాటికి
మాయవిద్య } కలలే నిజమాయె
ఆహా! మన వలపులు ఫలియించె

## విద్యాధర

మనసా! చంచలమేల? దారితెలిసి చనుమా !
పోపోరా! యికపోపోరా! ॥పోపోరా॥
మాయాలోకమె విడనాడి ॥పోపోరా॥
నారీలోకమె విడనాడి ॥పోపోరా॥
నెలతులనీడ సోకనిచోట
నిష్కాముడవై శాంతినిగాంచుమ
నమ్మకురా! నమ్మకురా భ్రమజెందకురా !
స్త్రీలోలతయే చింతాచితిరా ॥పోపోరా॥
అధరములోన తేనెలాన
అడియాసలబడి చెడిపోవగనేల ?
హృదయములోన హాలాహలవిష
పూరమురా! దరిజేరకురా! ॥యిక పోపోరా॥
శిలపై బాసలు చేసినకాని
తరుణుల ప్రేమలు స్థిరమని నమ్మకురా !
ఈసందేశము బోధలు చేసి
బ్రహ్మచారిగా పోపోరా ॥యిక పోపోరా॥



## కళావతి



కళాధరా! నను నిటువీడితే? అనాథనుగా!
కలలోగాంచిన సిరి కైవడియా మనగాథ? ||కళా||
ఆహా! తోడుకరి మేర్పై పెరసి ఆరిపోయె నా?
మన యీ ప్రేమజ్యోతి ఆరిపోయెనా? ఆరిపోయెనా?
శివుపై ఆనడి చేసి బాసలను
మరచితివా? జగాన ప్రేమ సత్యము గాదేనా?
నీవే దైవముగా నమ్మితి నా నెపమేమి? ||కళా||

ఓ.— కళానాథ! మొరవినవోయీ!
నీదాన నేనోయీ—
అంబనిఫల మొటిలో పడి ఆరగించు కంతలో
ఫెళ ఫెళమని తరువేతలపైని కూలుటాయె
ఇల బాధలకొరకేనా బ్రతుకీగతి ఆయె
హా విధీ! కళానిధీ!
ఓ కళానాథ! మొరవినవోయీ!

## ఉద్దండ

వగలాడి వనమోహిని!
వనజదళ నయన ||వగలాడి||
నిటువీడి మనజాల
నను నేలవే - తాళనిక ||వగలాడి
నీవే నారతిరాణివి - సాగమ
పాదపమగరి.................||నీవే||
.....................నీవే నా రతిరాణివి

## విద్యాధర



సీ॥ అవినీతి జగములనాచారములకంగ
పరలించితేనయ్యా పద్మనాభ?
అర్థంబు ప్రాణంబు ఆపదాంగి కొసగి
బేలవైపోతివా నీలకంఠ?
ఎదలోన బంధించితేని చంచల లక్ష్మి
నిలచునా ఒకచోట నీరజాక్ష?





ఎవరమ్మ నీవు? తల్లీ కాళివా? జీవ
హింసకే వెల్లువ హించుదమ్మ?
తే॥ గీ॥ కుసుములుంద్రాక్షలతో తృప్తిపడి సుఖాన
బ్రతుకుటదువు స్త్రీలగాలికి పాలుగాక
కామవిధ్వంసి నీతండ్రి కాదు, నీవె!
అచలిత బ్రహ్మచారివయ్యాగ నేళ!

### ఉద్దండ - స్త్రీలు

1వ స్త్రీ :- హే! వైకుంఠ భగవాన్! ఈక్రింద
జపించే సన్యాసులను నీవే తీసుకుపో
లేకుంటే మేమే బంగీకట్టేస్తాం
2వ స్త్రీ :- గడ్డిబొద్దులాగడ్డం పెంచి - గుడ్డిగొంగలా కూర్చున్నాడే!
3వ స్త్రీ :- కప్పనోటితో చప్పిదవడలతో డిప్పకష్ట కోతిదిగో చూడే!
1వ స్త్రీ :- కొంటి కొంటి తపములుచేసి కొంపలార్పె మంత్రాలే!
అందరు :- కొంటి కొంటి తపములుచేసి కొంపలార్పె మంత్రాలే!
ఉద్దండ :- ఎవరువారు? ఈబ్రహ్మచారి తపస్సు భంగంచేశారు
ఓహో! మీరా? ఏడవారా? భయపడకండి
ప్రచండ భండనదండి ఉద్దండమహర్షికి అబలలు
మీరిక చాలాదనండి - తపించడడీ - నమ్మండి?
కాంతలపిలచి వింతకోర్కెలు తీర్చేదే మాతపోరహస్యం
పెల్లకోయిచూస్తావే? పిల్లలకా? మూలికయిస్తా
భూతనాడిచేతిలో ఆడుతూండి చేతబడే
గట్టిమంత్రమే కడతామాడు - భూతం నవ్వుగంతాలి
పాకం మీయమ్మ వచ్చిపోయింది - పోతూ పోతూ మా
అత్తగు పిలిచిచెప్పింది - చెప్పిందీ, చెప్పింది
నిన్నూ నన్నూ పెళ్లిచేసుకోమన్నది వినవేపిల్లా
1వ స్త్రీ :- చూస్తారేమి? పారాగనపం పట్టుకురారేమే?
తలపై కొబ్బరికాయలుకొట్టి ఉప్పుపాతర్లో ఊరేద్దాం
ఉద్దండ :- ఓ లంకేశ్వరా! దశకంఠరావణా! శతకంఠరావణా!
రావణాబ్రహ్మ! నీ చెల్లెళ్లను వామీకివసికోల్పి
ఇలావస్తూ ఊరకున్నావేమిరో—



## యోగిని



జీవా! ఆపరమాత్మ ఆర్తరక్షాపరుడు
కరుణాసముద్రుడు - నమ్మి సేవించినవారికి
శాశ్వత లేదురా
తనకర్మలకు తానేరా
ద్వైతభావంబని దూరకురా ||తన||
తనువులు మారిన తనకర్మంబులు
అనుభవింపకే తీరవురా
తన తలవ్రాల్లను ఫలియించినచో
దైవ భావల యెందుకురా ||తన||
చీకటి వెలుగులు, కష్టసుఖంబులు
చేసిన కర్మకు ఫలములురా
బాగున నవ్వి, ఓగున యేడ్చే
పామరత్వమే భవ బంధమురా ||తన||
కలియుట బాయుట కాలవాహినీ
కష్టంబులచందమురా - జీవులు ||కలియుట||
ఆటు పోటు సంసార సాగరము
దాటిపోవరా తాల్మి నావపై ||నీవు||

## కళావతి

నీవుగాక యింకెవరే దేవీ?
ఓ జగదంబ! భవానీ! నాకిక ||నీవు||
సన్నిధి చేరినా - నే నీ సన్నిధిచేరినా
నామది శాంతిలేక యే సంతాపమందనేల? మాతా! ||నీవు||
మధుగాలిపై దెసమాలిన యీ
వదిచాలదా? నీదు శరణదాసి
మధుగాలిపై దెసమాలిన యీ
వదిచాలదా? యింకయూ నీలీల?







నా పతిపద సేవాగతిలేదా?
ఓ జననీ నీకిది తగవగునా?
రాదా? నాపై దయరాదా?
కాళీ! జగన్మాతా! కాళీ! జగన్మాతా
జగన్మాతా! జగన్మాతా! జగన్మాతా!

## విద్యాధర

ఉ|| ఎంతటి పాపకర్మముల
కీవు తెగంబడనున్న ఆశ్రిత
స్వాంతదయాపరుండు భగ
వంతుడు కృష్ణుడు నీకు సాయమై
వంతులు దీర్పకున్నె? గురు
వర్యుడు నారదుడారకుండునే?
గంతలుగట్టి నన్ను జ
గంబున గప్పిన దైవమోర్చునే?

## నారద

శా|| నీవా? రంభ! త్రిలోకసుందరివి! త
న్వీ! నీదుసౌందర్యమే
జీవధారమసే మహేంద్రునకు! నీ
సింగారపుంజూపె కాం
తా! వైరాగ్యపు యోగిపుంగవులకున్
సమ్మోహనాస్త్రంబవే!
నీవున్ నీపతియున్ సుఖంబె? దివికిన్
దీపంబు వెల్గింతువే?

